క్లుప్తంగా

పోలీసు కిష్టయ్య వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పోలీసులు

చెన్నూర్: మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు పోలీసు కిష్టయ్య వర్ధంతి పోస్టర్లను చెన్నూర్ పోలీసుస్టేషన్ ఆవరణలో గురువారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ రవీందర్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలెంద్ర శివయ్య ముదిరాజ్‌లు ఆవిష్కరించారు. ఏసీపీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ఎందరో ప్రాణత్యాగాలు చేశారని, అందులో పోలీసు కిష్టయ్య ఒకరని గుర్తు చేశారు. గందు రాజ్, తిరుపతి, భీమన్న, శ్రీపాల్, సంతోష్, రాజు, వెంకటేశ్, నాగేశ్, రాకేశ్, ఎస్సైలు సుబ్బారావు, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

భైరవస్వామిని దర్శించుకున్న ఏసీపీ



ఆలయంలో పూజలు చేస్తున్న ఏసీపీ

కోటపల్లి: పార్‌పల్లి గ్రామంలో కొలువైన భైరవస్వామిని గురువారం జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాశస్త్యం గురించి నిర్వాహకులు రాజేశ్, సంతోష్, నరేశ్, సర్వేశ్‌లు వివరించారు. కార్యక్రమంలో సీఐ సుధాకర్, ఎస్సై రాజేందర్ పాల్గొన్నారు.

2న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్

కోటపల్లి: మండలంలోని కొండంపేట గ్రామంలో వచ్చే నెల 2న రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు 70322 70694, 81868 70853 నంబర్లలో సంప్రదించాలన్నారు. ప్రథమ బహుమతి రూ.20వేలు, ద్వితీయ బహుమతి రూ.10వేలు, తృతీయ బహుమతి రూ.5వేలు ఉంటుందని తెలిపారు.

దీక్షాదివస్‌ను విజయవంతం చేయండి

చెన్నూర్: మంచిర్యాల జిల్లా నస్పూర్ బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజా రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వరాష్ట్ర సాధన కోసం నవంబర్ 29న కేసీఆర్ తలపెట్టిన దీక్షాదివస్ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు మహేశ్, శంకర్, శ్రీనివాస్, సుధాకర్, మాజీ ఎంపీపీ బాపు, మాజీ సర్పంచ్ కృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ఆశిస్, సతీశ్, ఆరీఫ్, నాయబ్, మహేందర్, వెంకటేశ్, మల్లేశ్ పాల్గొన్నారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి

పాతమంచిర్యాల: ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ అన్నారు. గురువారం జిల్లాకేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో హెటిరో ల్యాబ్స్ వారు నిర్వహించిన జాబ్‌మేళాకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రైవేట్ రంగ సంస్థలు కూడా ఉద్యోగులు ఉన్నతంగా ఎదిగే అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. మిమ్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, హెటిరో డ్రగ్స్ ప్రతినిధులు సమీర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

భీమిని: కన్నెపల్లి రైతువేదికలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఆయిల్ పామ్ సాగు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించనున్నట్లు ఉద్యానవన శాఖాధికారి అరుణ్ తెలిపారు. అవగాహన సదస్సుకు భీమిని, కన్నెపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల్లోని రైతులు హాజరై ఆయిల్‌పామ్ సాగులో సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

'బాల ప్రతిభ కళోత్సవ్' పోటీలు విజయవంతం చేయాలి

మందమర్రిరూరల్: డిసెంబర్ 2న స్థానిక సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించే బాల ప్రతిభ కళోత్సవ్ పోటీలను విజయవంతం చేయాలని నిర్వాహకుడు సునార్కర్ రాంబాబు తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజశేఖర్‌తో కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. చిన్నారుల్లో ప్రతిభను వెలికితీసే పోటీల్లో చిన్నారులు పాల్గొని వారి ప్రతిభ ప్రదర్శించాలని తెలిపారు.



మందమర్రిరూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు



పాతమంచిర్యాల: నివాళులర్పిస్తున్న దళిత నాయకులు



చెన్నూర్: పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

జ్యోతిబా పూలేకు ఘన నివాళి

భీమారం/చెన్నూర్/ మందమర్రిరూరల్/ పాతమంచిర్యాల/ జన్నారం/ బెల్లంపల్లి/ మంచిర్యాలక్రైం: జిల్లాలోని ఆయా మండలాల్లో మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో బీసీ ఐక్యవేదిక, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు, జిల్లా బార్ అసోసియేషన్ నాయకులు, భీమారం మండల కేంద్రంలో గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం నాయకులు, చెన్నూర్ పట్టణంలో బీసీ సంఘాలతో పాటు వివిధ సంఘాలు, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహానికి నివాళులర్పించారు. మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని జయశంకర్ చౌరస్తా వద్ద వీహెచ్‌పీఎస్ జాతీయ నాయకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో వర్ధంతి నిర్వహించారు. జన్నారం మండల కేంద్రంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం నాయకులు, బెల్లంపల్లిలో పూలే, పెరియార్, అంబేద్కర్ ఆలోచన వేదిక, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తాలో కొవ్వొత్తులతో పూలేకు శ్రద్ధాంజలి ఘటించారు.



భీమారం: పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



జన్నారం: నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



బెల్లంపల్లి: కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటిస్తున్న నాయకులు



మంచిర్యాలక్రైం: నివాళులర్పిస్తున్న న్యాయవాదులు

రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు మోడల్‌స్కూల్ విద్యార్థులు



టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైన విద్యార్థులు

మందమర్రిరూరల్: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో చదివే ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌కు ఎంపికైనట్లు స్కూల్ ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ తెలిపారు. గురువారం మంచిర్యాల బాలుర హైస్కూల్లో నిర్వహించిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో యూ.సహస్ర (10వ తరగతి), ఎస్.సహస్ర (9వ తరగతి), శౌర్యతేజ (8వ తరగతి) పాల్గొని ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

కొనుగోలు కేంద్రం సందర్శన



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతీలాల్ నాయక్

మందమర్రిరూరల్: మండలంలోని సారంగపూర్, పొన్నారం, వెంకటాపూర్ గ్రామ పంచాయతీల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నెలకొల్పిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ నాయక్ గురువారం సందర్శించారు. ఈసందర్భంగా కొనుగోలు కేంద్రాల్లోని పరిస్థితులను రైతులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రానికి ఇంత వరకు రైతులు ధాన్యం విక్రయించకపోవడంతో వారిని ప్రశ్నించారు. మద్దతు ధర కంటే తక్కువకు అమ్ముకోకూడదన్నారు.

సర్వే ఎంట్రీని వేగవంతం చేయాలి



సర్వే నమోదు పరిశీలిస్తున్న డీపీవో



కన్నెపల్లి ఎంపీడీవో కార్యాలయంలో..

కోటపల్లి: సమగ్ర ఇంటింటా సర్వే డేటా ఎంట్రీని వేగవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. గురువారం కోటపల్లి మండలకేంద్రంలో సర్వే ఎంట్రీని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సర్వే ఎంట్రీలో తప్పులు లేకుండా నమోదు చేయాలని, ప్రతిరోజు రిపోర్టును మండల ప్రత్యేకాధికారికి అందించాలన్నారు. సర్వే ఆన్‌లైన్ ప్రక్రియ వేగవంతం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం, ఎంపీడీవో సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ రాజు, ఏపీవో బాలయ్య పాల్గొన్నారు.

భీమిని: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆర్థిక, సామాజిక, కుల గణన సర్వే వివరాలను తప్పులు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జెడ్పీ సీఈవో గణపతి అన్నారు. గురువారం కన్నెపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంతో పాటు ఎంఆర్‌సీ కేంద్రంలో చేపడుతున్న సర్వే ఆన్‌లైన్ పనులను ఆయన ఎంపీడీవో శంకర్‌తో కలిసి పరిశీలించారు. ఆన్‌లైన్ వివరాల నమోదును వేగవంతం చేయాలన్నారు. ఆయన వెంట ఏపీవో శ్రీనివాస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

జైపూర్‌లో..

జైపూర్: మండలంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో డాటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. ఎంపీవో బాపురావు ఉన్నారు.

'పల్లెనిద్రతో గ్రామాలు ప్రశాంతం'



అవగాహన కల్పిస్తున్న సీఐ అఫ్జలొద్దీన్

నెన్నెల: రాత్రిపూట పోలీసులు చేస్తున్న పల్లెనిద్ర కార్యక్రమంతో గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని, ప్రజలకు పోలీసులపై విశ్వాసం పెరుగుతుందని బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ అన్నారు. గురువారం రాత్రి మండలంలోని కొత్తూర్‌లో రామగుండం సీపీ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన పోలీసుల పల్లెనిద్ర కార్యక్రమంలో నెన్నెల ఎస్సై ప్రసాద్‌తో కలిసి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ పల్లె సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత చెడువ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. నూతన చట్టాలు, డయల్ 100, 1930లపై వివరించారు.

పదోన్నతి పొందిన అధికారులకు సన్మానం



రాధాకృష్ణను సన్మానిస్తున్న అధికారులు

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే న్యూటెక్ గనిలో మేనేజర్(ఎస్ఓఎం)గా పనిచేస్తున్న స్వామిరాజును డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా ప్రమోషన్ పొందిన సందర్భంగా గురువారం ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఐఎన్‌టీయూసీ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు శంకర్ రావు, గని ఫిట్ సెక్రటరీ మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారికి..

శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఆర్కే 5 గనిలో ఇంజినీర్‌గా పనిచేసి డిప్యూటీ ఎస్ఈగా పదోన్నతిలో భాగంగా బదిలీపై వెళ్తున్న రాధాకృష్ణను గని అధికారులు, ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. గురువారం గనిపై జరిగిన కార్యక్రమంలో గని మేనేజర్ సుధీర్ కుమార్ ఆయనను శాలువాతో సత్కరించారు. గని రక్షణ అధికారి రాందాస్, అసిస్టెంట్ మేనేజర్ శివయ్య, సంక్షేమాధికారి రణదీప్, వర్క్ ఇన్స్‌పెక్టర్లు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలి



సమస్య వివరిస్తున్న సంతోష్‌కుమార్

వేమనపల్లి: మండలంలోని నీల్వాయి సబ్‌స్టేషన్‌ని గురువారం సందర్శించేందుకు వచ్చిన చీఫ్ ఇంజినీర్ కన్‌స్ట్రక్షన్ బికంసింగ్‌ను మాజీ జెడ్పీటీసీ ఆర్.సంతోష్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాబీర్‌అలీలు కలిశారు. వేమనపల్లి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ పనులు నత్తనడకన సాగుతున్నాయని త్వరగా పనులు పూర్తి చేయించాలని విన్నవించారు. మండలంలోని విద్యుత్ సమస్యలను నివారించి ప్రజలకు మెరుగైన విద్యుత్ అందేలా చూడాలని కోరారు. డిసెంబర్ 10లోపు సబ్‌స్టేషన్ పూర్తయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్‌రావు, బెల్లంపల్లి డీఈ రాజన్న, ఏడీ కన్‌స్ట్రక్షన్ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏడీ రూరల్ రవికుమార్, వేమనపల్లి ఏఈ దీక్షిత్, మాజీ సర్పంచ్‌లు గాలి మధు, తిరుపతిరెడ్డి, నాయకులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

బెల్లంపల్లిరూరల్: బెల్లంపల్లి మండలం బుధాకుర్దు గ్రామ పంచాయతీలో గురువారం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్‌లో ఓపెన్ జిమ్, మోతుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ కారుకూరి రాంచందర్, కాంగ్రెస్ నియోజకవర్గ అధికారప్రతినిధి బత్తుల రవి, ఎంపీడీవో మహేందర్, పంచాయతీ రాజ్ ఏఈ విష్ణుకుమార్, నాయకులు మల్లేశ్, సురేశ్, రఘు, బాలకృష్ణ, రాజేశం, కార్యదర్శి సాదుల్లా, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మధున పోచమ్మ వారోత్సవాలు ప్రారంభం



పోలుపై గ్రామదేవతలతో పూజార్లు

వేమనపల్లి: మండల కేంద్రంలోని జాలరివాడలో మధున పోచమ్మ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. నకాశి కళాకారులు గ్రామదేవతలకు రంగులు అద్దగా వారోత్సవాల ప్రారంభం రోజున గ్రామ దేవతలను పోలుపై ఉంచారు. మండల కేంద్రంలోని సుమారు 300 జాలరి కుటుంబాలు వారోత్సవాల్లో పాల్గొననున్నారు. వారం రోజులు మద్యం, మాంసాలకు దూరంగా ఉంటూ నదికి వెళ్లి చేపలు పట్టకుండా కట్టుదిట్టమైన కుల కట్టడితో వారోత్సవాలు ప్రారంభించారు.

మాలల గర్జన విజయవంతం చేయండి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

జైపూర్: మండలంలోని ఇందారం గ్రామంలో 'హలో మాల.. చలో హైదరాబాద్' సింహగర్జన పోస్టర్లను ఆవిష్కరించారు. డిసెంబర్ 1న మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని చెన్నూర్ నియోజకవర్గం మాల సంఘం అధ్యక్షుడు శీలం వెంకటేశ్ తెలిపారు. మాలల హక్కుల సాధనకు ఐక్యం కావాల్సిన అవసరం ఉందన్నారు. మల్లేశ్ ఉన్నారు.

డీసీపీని కలిసిన పీపీ రాంబాబ్



డీసీపీకి మొక్క అందజేస్తున్న పీపీ రాంబాబ్

మంచిర్యాలక్రైం: స్థానిక డీసీపీ ఎగ్గడి భాస్కర్‌ను పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.రాంబాబ్ గురువారం డీసీపీ చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. జిల్లాలో చిన్న పిల్లలు, బాలికలు, మహిళలపై జరుగుతున్న వివిధ రకాల వేధింపులపై చర్చించారు. పీపీ వెంట న్యాయవాదులు మోతే రాజలింగు, కాగితపు సునీల్‌కుమార్ ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

చెన్నూర్: సమగ్రశిక్షలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు కనీస వేతన స్కేలును అమలు చేయాలని చెన్నూర్ కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రత్యేకాధికారి సుమలత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కనీస వేతన స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా మూడోరోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి శ్రీలక్ష్మి, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

తాండూర్‌లో..

తాండూర్: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ సిబ్బంది నిరసన తెలిపారు. టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కేజీబీవీ, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. టీఎస్ యూటీఎఫ్ కేజీబీవీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమన చైతన్య, స్పెషల్ ఆఫీసర్ కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్

చెన్నూర్: ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన విజయోత్సవాల విజయవంతం కోసం ప్రత్యేక కార్యచరణపై కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులకు అవగాహన కల్పించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ అన్నారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహించే ప్రజాపాలన విజయోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ నవాజ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

గిరిజన చట్టాలు ఉల్లంఘించొద్దు



వినతిపత్రం అందజేస్తున్న ఆదివాసీ నాయకులు

కాసిపేట: గిరజన చట్టాలను ఉల్లంఘించి ఆదివాసీలకు అన్యాయం చేయవద్దని తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఆదివాసీ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. మండలంలోని ఏజెన్సీ ప్రాంతం రొట్టెపల్లి గ్రామపంచాయతీలోని భూములను ఎలాంటి అనుమతులు లేకుండా అటవీశాఖకు ఇవ్వడం సరికాదన్నారు. ఆదివాసీ సంఘాల నాయకులు హన్మంతు, జంగు, బాపు, కిషన్, గణపతి, జలపతి, రాందాస్, లక్ష్మణ్, శంకర్, భగవంతరావు, భీం తదితరులు పాల్గొన్నారు.

మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

రామకృష్ణాపూర్: హైదరాబాద్‌లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్‌లో జనవరి 5, 6, 7వ తేదీలలో నిర్వహించనున్న అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం జాతీయ మహాసభల పోస్టర్లను గురువారం పట్టణంలో ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా దళితులు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధికి నోచుకోవడం లేదని దళితులకు కేటాయించిన నిధులు దారి మళ్లకుండా స్వయం ఉపాధి పథకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దళితుల సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ రూపొందించేందుకు చేపట్టిన మహాసభలకు దళితులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. డీహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు వెంకటస్వామి, రవి, మిట్టపెల్లి పాల్, మామిడిగోపి, రాయమల్లు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

జన్నారం: మండలంలోని మహిళా సంఘ సభ్యులు, యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో సుమారు 35 మందికి జ్యూట్ బ్యాగు తయారీ శిక్షణ కార్యక్రమం గురువారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్‌డీవో కిషన్ హాజరయ్యారు. స్వయం ఉపాధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తహసీల్దార్ రాజమనోహర్ రెడ్డి, ఎంపీడీవో శశికళ, ఆర్ సెటీ సంస్థ డైరెక్టర్ మహమ్మద్ గౌస్, జాబ్స్ జీడీఎం రామ్ చందర్, ఏపీఎం బుచ్చన్న తదితరులు ఉన్నారు.

చలి తిప్పలు.. ఆరుబయట పాఠాలు



దండేపల్లి: రోజురోజుకూ చలితీవ్రత పెరుగుతోంది. చలికి తరగతి గదిలో కూర్చొని విద్యార్థులు పాఠాలు వినలేకపోతున్నారు. దండేపల్లి ఉన్నత పాఠశాలలో చలి తీవ్రత తట్టుకోలేక, వెచ్చదనం కోసం ఆరుబయట ఎండలో కూర్చొని పాఠాలు వింటున్న దృశ్యాన్ని 'సాక్షి' క్లిక్‌మనిపించింది.